రైజింగ్‌డే ప్రదర్శనలో కూచిపూడి నృత్యప్రదర్శన

అలరించిన ఎన్టీపీసీ రైజింగ్‌డే ప్రదర్శనలు

జ్యోతినగర్, నవంబర్ 8: ఎన్టీపీసీ 50వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ప్రాజెక్టుస్థాయిలో రైజింగ్‌డే వేడుకలు టౌన్‌షిప్‌లోని కాకతీయ ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులు అలరించాయి. ఎన్టీపీసీ పరిపాలన భవన్‌లో సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఎన్టీపీసీ ప్రయాణంలో సాధించిన మైలురాళ్లను వివరించారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో ఎన్టీపీసీ ప్రధానపాత్ర పోషిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్టీపీసీ చేపట్టిన సహజ వనరుల ప్రాజెక్టు విద్యుదుత్పత్తిని వివరించారు. అనంతరం వేదికపై మేడూరి సాయికృష్ణ బృందం శాస్త్రీయ గాన ప్రదర్శన, మనోహరమైన సాస్కృతిక ప్రదర్శనలు, కూచిపూడి నృత్యప్రదర్శన జరిగింది. రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్టు జీఎంలు, ఉన్నతాధికారులు, ఉద్యోగ కుటుంబాలు పాల్గొన్నాయి.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు అప్పన్నపేట విద్యార్థులు

క్రీడాకారులను అభినందిస్తున్న హెచ్ఎం పురుషోత్తం, ఉపాధ్యాయులు

పెద్దపల్లి రూరల్, నవంబర్ 8: ఎస్‌జిఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 8 వతరగతి విద్యార్థి పుట్ట వర్షిత, జంగిలి శ్రీఅర్చన, 7 వతరగతి విద్యార్థి బీ సృజన్ హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరంతా ఈ నెల 10వ తేదీ వరకు హుస్నాబాద్‌లో జరిగే ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను శుక్రవారం శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం పురుషోత్తం పీఈటీ డాక్టర్ వేల్పుల సురేందర్, ఉపాధ్యాయులు, పలువురు సీఆర్పీలు అభినందించారు.

బెస్తపల్లిలో డీఎల్పీవో పర్యటన

మంథని రూరల్, నవంబర్ 8: బెస్తపల్లి పంచాయతీని డీఎల్పీవో సతీశ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీలో చేపడుతున్న పారిశుధ్య పనులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఇంటింటా చెత్త సేకరించాలని, ఎస్‌డబ్ల్యూఎం షెడ్‌లో వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని, ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్‌ను అమ్మి ఆ నగదును గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయాలన్నారు. ఇంటి పన్ను 100 శాతం పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలను సందర్శించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రేణుక ఉన్నారు.

ప్యాక్స్ ద్వారా మరింత మెరుగైన సేవలు

- జిల్లాలో కొత్తగా 5నుంచి 7 సంఘాల ఏర్పాటు
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, నవంబర్8: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. కొత్త వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో శుక్రవారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు అన్ని రకాల సేవలు అందించేందుకు ప్రాథమిక సహకార సంఘాలను విస్తరించాలన్నారు. జిల్లాలో అదనంగా మరో 5 –7 సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సహకార సంఘాల్లో దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలతో పాటు ఎరువులు విత్తనాల విక్రయం, ధాన్యం సేకరణ, బంగారు రుణాలు, ఇతర సేవలు అందించాలన్నారు.ఎలిగేడు, చిన్నకల్వల సంఘాల పరిధిలోని జన ఔషధ కేంద్రాల నిర్వహ ణకు రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. గ్రామాల్లో ఎఫ్‌సీఎస్ అనుకూలంగా ఉన్న చోట డెయిరీ కార్పొరేట్ సొసైటీలు ఏర్పాటు చేయాలన్నారు.అందుకు నాబార్డు ద్వారా ఆర్థిక సాయం అందించాలని డీడీ ఎంను ఆదేశించారు. సహకార సంఘాల గోదాములు , కోల్డ్ స్టోరేజీ, రైస్ మిల్లుల ఏర్పాటుకు ముందుకు వస్తే అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు. జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంచాలి

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో విద్యా సంవత్సరం ముగిసిన నాటికి కనీసం 80 శాతం మంది విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి తేనీటి విందులో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీఈవో డీ మాధవి, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూసేకరణ పూర్తి చేయాలి

వరంగల్ –మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ సేకరణపై అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు వరంగల్ –మంచిర్యాల 136 జీ నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపులు, సింగరేణి సంబంధించి పెండింగ్ ఆర్ అండ్ ఆర్ పై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మంథని ఆర్డీవో సురేశ్, సింగరేణి భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, సంబంధిత తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్, నవంబర్8: అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే విజయరమణారావు ఆకాక్షించారు. అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో కాల్వశ్రీరాంపూర్‌లో అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తన జన్మదినం సందర్భంగా ఇక్కడ నిర్మించే అయ్యప్పదేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వర గా ఆలయ నిర్మాణం పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం ఎమ్మెల్యేను సేవాసమితి సభ్యులు సత్కరించారు. ఇక్కడ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు పెద్దిరెడ్డి వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి కొమురయ్యగౌడ్, సభ్యులు, జగత్మహామునీశ్వర స్వామి ఆలయ ఆశ్రమ నిర్వాహకులు బసవత్తుల రాజ మౌళ్వీర స్వామి, మాజీ ఎంపీపీ లు గోపగాని సారయ్యగౌడ్,

ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

నూనేటి సంపత్, మాజీ జడ్పీటీసీలు లంక సదయ్య, వంగళ తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే చందర్‌పై విమర్శలు మానుకోవాలి

ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ నేతలు

గోదావరిఖని, నవంబర్ 8: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ మెప్పు కోసమే కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు, నాయకులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడారు. చిరు వ్యాపారులను ఎక్కడ నష్టపరిచామని పేర్కొన్న కాంగ్రెస్ నాయకులకు సూటిగా అడుగుతున్నామని, మని, ఎన్టీపీసీలో చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించి ఆరునెలలు దాటినా ఎక్కడ ఉపాధి కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. గాంధీ మార్కెట్‌లో చిరు వ్యాపారాలను తొలగించి, ఉపాధి కల్పించలేదన్నారు. ముందు నుంచి మాజీ ఎమ్మెల్యే చందర్ అభివృద్ధికి తాము అడ్డుకాదని పేర్కొంటున్నారని, కాని విధానపరమై అభివృద్ధి జగాలని కోరుతు న్నారని గుర్తు చేశారు. ముందు చిరు వ్యాపారులు రోడ్డున పడకుండా ఉపాధి కల్పించాలని చెప్పినప్పటికి కొందరు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ మెప్పు కోసం అసత్య ఆరోపణలు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు మచ్చలేని బీఆర్ఎస్ నేత కోరుకంటి చందర్‌పై ఆరోపణలు తగదని హితవు పలికారు. ఇక్కడ బీఆర్ఎస్ నియోజకవర్గ అధికారి ప్రతినిధి నారాయణదాసు మారుతి, కార్పొరేటర్ గాదం విజయ్, గంగానగర్ పట్టణ అధ్యక్షుడు అచ్చెవేణు, కార్పొరేషన్ పరిధిలోని ఆయా బీఆర్ఎస్ నాయకులు దేవరాజ్, జక్కుల తిరుపతి, మేడి సదానందనం, నాయకులు గుంపుల లక్ష్మీ, ఇరుగురాళ్ల శ్రావాణ్, తోకల రమేశ్, సత్తు శ్రీనివాస్, నీరటి శ్రీను, రామరాజు, అవునూరి వెంకటేశ్, రాములు, దాసరి బాలరాజ్, బొబ్బలి సతీశ్, కిరణ్‌జీ, వెంకటేశ్, రామకృష్ణ, హరికృష్ణ, సతీశ్ ఉన్నారు.

ఓసీపీ-1పీవోకు టీబీజీకేఎస్ నేతల సన్మానం

పీవోను సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

యైటింక్లయిన్ కాలనీ/ రామగిరి, నవంబర్ 8 : ఆర్జీ–3 ఓసీపీ–1 పీవో గా జే రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్జీ–3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్, అల్లం తిరుపతి, జిటుకు శ్రీనివాస్, సీహెచ్ శ్రీనివాస్, నల్ల అశోక్ పోతరాజు రవి, వెంకట్ రెడ్డి, అబ్దుల్ కమర్, సైండ్ల సత్యనారాయణ, శ్రీకాంత్, వాసర్ల కనకయ్య, హరికిషన్ సెబాస్టియన్, వెంకటరావు, మహేందర్, లక్ష్మీనారాయణ, కొలిపాక ప్రవల్లిక,రోహిణి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED HELPERS

jobs Apply Now!

★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

CHANGE OF NAME

★ I,Kesireddy Narsareddy S/o. Bhoomaiah (Old Name) H.No. 12-79, Rudrangi Village & Mandal, Rajanna Sircilla Dist. My Surname and My Father Name changed to KESHIREDDY NARSAREDDY S/o. KESHIREDDY BHUMAIAH (New Name)
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెద్దపల్లి, నవంబర్8: 33/11 కేవీ గుండమ్మ కట్ట సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండ్, శాంతినగర్, కొంతంవాడ, క్రిస్టియన్ కాలనీ, ప్రగతినగర్, అమర్ నగర్, బండారి కుంట, మసీద్, చింతలవాడ, తెనుగువాడ చందపల్లి ప్రాంతాలలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

మంథనిలో..

మంథని, నవంబర్ 8: మంథని, గుంజపడుగు, నాగారం ఉప ఉప కేంద్రాల పరిధిలో శనివారం సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ రాజేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉప కేంద్రం అత్యవసర మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సరఫరాను నిలిపి ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులంతా సహకరించాలని కోరారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్, నవంబర్ 8: కమాన్‌పూర్, రొంపికుంట విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మతుల్లో భాగంగా శనివారం కమాన్‌పూర్, జూలపల్లి, పెంచికల్‌పేట, గుండారం, రొంపికుంట, నాగారం, లింగాల, పేరపల్లి, గొల్లపల్లిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని సెక్షన్ ఆఫీసర్ తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

పెద్దపల్లి రూరల్, నవంబర్ 8: అప్పన్నపేట సింగిల్ విండో డైరెక్టర్ సోమ చంద్రయ్య పెద్దపల్లి మార్కెట్ డైరెక్టర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం అప్పన్నపేటలో సింగిల్ విండో కార్యాలయంలో చంద్రయ్యను సన్మానించారు. విండో చైర్మన్ చింతపండు సంపత్, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆర్జీ-2 ఎస్‌వోటు జీఎం గా రాముడు

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 8 : ఆర్జీ–2 ఏరియా ఎస్‌ఓటు జీఎంగా రాముడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ పని చేస్తూ ఉద్యోగోన్నతి బదిలీపై వచ్చిన ఆయన శుక్రవారం జీఎం కార్యాలయంలో ఎస్‌ఓటుజీఎం గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయం సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో రక్షణాధికారి సంతోష్ కుమార్, డీజీఎం(ప) అనిల్ కుమార్, ఐఈడీ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జూలపల్లి, నవంబర్ 8 : ధూళికట్ట సింగిల్ విండో ఆధ్వర్యంలో బాలరాజ్‌పల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జూలపల్లి ఏఎంసీ చైర్మన్ గండు సంజీవ్ పారంభించారు. విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, వైస్ చైర్మన్ కంది మల్లారెడ్డి, సీఈవో రవీందర్‌రెడ్డి, నాయకులు కొమ్మ భూమయ్య, కొమ్మ మల్లేశం, కోరుకంటి మల్లయ్య, రేశవేని మల్లేశం పాల్గొన్నారు.

ముత్తారం, నవంబర్8: ఖమ్మంపల్లిలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఏపీఎం పద్మ శుక్రవారం ప్రారంభించారు. ఇక్కడ సీసీ రాధిక, రైతులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

కోలొసిటీ, నవంబర్ 8: రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 30 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. ఈమేరకు శుక్రవారం స్థానిక లయన్స్ భవన్ వద్ద కంటి బాధితులను ప్రత్యేక బస్సులో కరీంనగర్ రేకుర్తి కంటి దవాఖానకు తీసుకవెళ్లారు. క్లబ్ అధ్యక్షులు పీ.మల్లికార్జున్ హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రేకుర్తి దవాఖానకు తీసుకవెళ్లి కంటి ఆపరేషన్లు అనంతరం లబ్ధిదారులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారు. కంటి సమస్యతో బాధపడుతూ ఆపరేషన్లు చేయించుకోలేని వారు లయన్స్ భవన్‌లో సంప్రదిస్తే ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని క్లబ్ అధ్యక్షుడు తెలిపారు. అంతకు ముందు ప్రధాన కూరగాయల మార్కెట్‌లో షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా అల్పాహారం వితరణ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి గోవర్ధన్‌రెడ్డి, బంక రామస్వామి, గంగాధర్, ఆంజనేయులు, తిలక్ చక్రవర్తి పాల్గొన్నారు.

క్వింటాలు పత్తి ధర రూ. 6900 లోపే

మార్కెట్ కు వచ్చిన పత్తి బస్తాలు

పెద్దపల్లి, నవంబర్8: పెద్దపల్లి ఏఎంసీలో పత్తి కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ. 7521 పలుకుతదున్నది. ఇక్కడ కొనుగోళ్లు ప్రారంభమైన నాటి నుంచి నుంచి ఇప్పటి వరకు క్వింటాలు పత్తి ధర రూ. 6900లోపే పలికింది. కనీసం రూ. 7వేల మార్క్‌ను చేరడం లేదు. అయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు పెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

గరిష్ఠ ధరలు ఇలా...

గత నెల 29న రూ. 6650, 30న రూ. 6575, ఈనెల 4న రూ. 6811, 5న రూ. 6821, 6న, రూ. 6851, 7న రూ. 6858, 8న రూ. 6891 పలికింది. అంటే రోజుకో రూ. 10 నుంచి రూ. 40 వరకు పెంచడాన్ని పరిశీలిస్తే ఖరీదుదారులందురు చర్చించుకొని రేట్లు పెడుతున్నట్లు తెలుస్తున్నది. గరిష్ఠ ధర కూడా చాలా కొద్ది మందికే పెడుతున్నారని, చాలా మందికి రూ. 6000లోపే వస్తుందని రైతులు మండిపడుతున్నారు.

గరిష్ఠ ధర రూ. 6891

పెద్దపల్లి ఏఎంసీలో శుక్రవారం గరిష్ఠ ధర రూ. 6891 పలికింది. 339 రైతులు 1251 సంచుల్లో తీసుకవచ్చిన 1376 క్వింటాళ్ల పత్తిని వ్యాపారులు కొనుగోలు చేశారు. గరిష్ఠ ధర రూ. 6891, కనిష్ఠ ధర రూ.5852, మధ్యస్థ ధర రూ. 6652 లభించిందని ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజు పృథ్వీరాజ్ తెలిపారు.

ట్రినిటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వర్క్‌షాప్

వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపక బృందం

పెద్దపల్లి కమాన్, నవంబర్ 8 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ, క్లౌడ్ కంప్యూటింగ్ ఫండమెంటల్స్ సర్టిఫికెషన్ ప్రోగ్రామ్‌పై ఐదు రోజుల వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా టెక్నికల్ ట్రైనర్ నరేశ్ విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్, ఫండమెంటల్స్, ఇండస్ట్రీ ప్రాబ్లమ్స్ స్టేట్‌మెంట్స్, లోడ్ బ్యాలెన్స్, వీపీఎన్ క్లౌడ్ లోడ్ బ్యాలెన్స్, ఐవోటీ , సేజ్‌మేకర్ ఆటో టాయిలెట్, అమెజాన్ పాళి తదితర అంశాలపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేషన్ మాట్లాడుతూ.. ట్రినిటి ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి కార్యాచరణలో భాగంగా విద్యార్థులకు వర్క్‌షాపులు నిర్వహించి, ఉద్యోగాలు పొందేందుకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు

ధర్మారం,నవంబర్8: సాయంపేట,గోపాల్‌రావుపేటలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.సాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలు, బలపాల ప్యాకెట్లు, నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం జాడి శ్రీనివాస్‌ను క్లబ్ సభ్యులు సన్మానించారు. అదేగ్రామానికి చెందిన ఓ నిరుపేద పేద మహిళకు కుట్టుమిషన్ వితరణ చేశారు. గోపాల్‌రావుపేటకు చెందిన ఓ రైతుకు స్ప్రే మిషన్ చార్జర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సాయంపేట పీఎస్ హెచ్ఎం జాడి శ్రీనివాస్, పాఠశాల చైర్ పర్సన్ నరిగే ప్రమీల,ఉపాధ్యాయులు, క్లబ్



విద్యార్థులకు పలకలు, నోట్ బుక్కులు అందిస్తున్న క్లబ్ సభ్యులు

ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ముజాహిద్,కోశాధికారి కట్ట రమేశ్, సభ్యులు పుప్పలంచ దయానంద్,చంద్రకాంత్ రెడ్డి,గోపాల్‌రావుపేట మాజీ సర్పంచ్ చింతల జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

జమ్మికుంటలో రోడ్డు ప్రమాదం : ఒకరి మృతి

రమేశ్(ఫైల్)

ముత్తారం, నవంబర్ 8: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నాగంపేట శివారులో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముత్తారం మండలానికి చెందిన చుంచు రమేశ్ (35) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముత్తారం మండలం ఓడేడు పరిధిలో ని వెంకటేశ్వరపల్లికి చెందిన చుంచు రమేశ్, మండల కేంద్రానికి చెందిన వరుసకు బావ అయిన తాడవేన చంద్రమౌళితో కలిసి బైక్‌పై జమ్మికుంటకు వెళ్లారు. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా జమ్మికుంట మండలం నాగంపేట వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో చుంచు రమేశ్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయాడు. చంద్రమౌళికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని అంబులెన్స్ లో జమ్మికుంట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హన్మకొండకు తీసుకెళ్లారు. పోలీసులు కేసు ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య శిరీష, కొడుకు అశ్వత్థామ, కూతురు అనుజ్ఞ ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి ట్రాఫిక్ డ్యూటీ

- శిక్ష విధించిన జూనియర్ సివిల్ జడ్జి మంజుల

పెద్దపల్లి కమాన్, నవంబర్ 8 : మద్యం తాగి వాహనాలు నడిపిన 20 మందికి రూ. 23వేల జరిమానా విధిస్తూ పెద్దపల్లి జూనియర్ సివిల్ జడ్జి మంజుల శుక్రవారం తీర్పునిచ్చారు. అయితే ఇందులో అత్యధికంగా మద్య తాగి డ్రైవింగ్ చేసిన కమాన్‌పూర్‌కు చెందిన ఇందారపు రమేశ్‌కు రూ. 500 జరిమానాతో పాటు సామాజిక సేవలో భాగంగా రెండు రోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వర్తించాలని తీర్పు చెప్పారు. శని, ఆదివారాల్లో రమేశ్‌ను ట్రాఫిక్ విధుల్లో ఉపయోగించుకోవాలని పోలీసులకు సూచించారు.

లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ సమస్యలపై చర్చ

మంత్రి శ్రీధర్‌బాబుతో లద్నాపూర్ భూనిర్వాసితులు

రామగిరి, నవంబర్ 8: సింగరేణి ఆర్జీ–3 ఏరియా ప్రభావిత లద్నాపూర్‌లో సింగరేణి సమస్యలు, ఆర్ అండ్ ఆర్ తది తర సమస్యలపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సింగరేణి సంస్థ సీఎండీతో చర్చించినట్లు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సమస్యలను వెంటనే పరి ష్కరించాలని సంస్థ సీఎండీకి ఆయన సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, కాంగ్రెస్ నాయకులు వనం రాంచం ద్రారావు, బర్ల శ్రీనివాస్, తొగరి లింగయ్య, పొన్నం సత్యనారాయణ, తాళ్లపల్లి చంద్రయ్య, జమీల్, రమేశ్, తాటి శ్రీనివాస్, కండె శంకర్ తదితరులున్నారు.

సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలి

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఓదెల, నవంబర్ 8 : ఈ నెల 10న పెద్దపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సంఘం మండలాధ్యక్షుడు కావటి రాజు విజ్ఞప్తి చేశారు. ఓదెలలో సదర్ సమ్మేళనం కరపత్రాలను శుక్రవారం విడుదల చేసి మాట్లాడారు. యాదవులు ప్రతిష్టాత్మకంగా ఏర్